## రెండో రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె

### ఒంటికాలుపై నిరసన వ్యక్తం చేసిన కార్మికులు

రాజంపేట అర్బన్, డిసెంబరు 27 ప్రభాతవార్త



సమస్యల పరిష్కారం కోసం మెరుపు సమ్మె చేపట్టిన మున్సిపల్ కార్మికులు రెండో రోజు బుధవారం ఒంటికాలుపై నిలబడి సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగిన ఆందోళనల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సి.రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ఓబయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ చేసిన కుటుంబాలవారికి సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటిల్లో కార్మికులను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి, సాలమ్మ, పెంచలమ్మ, రమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 28 డిసెంబర్ 2023


## అంగన్‌వాడీలకు ఎళ్లవేళలా తోడుగా నిలుస్తాం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి రూరల్, డిసెంబరు 27, ప్రభాతవార్త

అంగన్‌వాడీలకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని రాయచోటి ఎమ్మెల్యే గడి కోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేని నియోజకవర్గ పరిధిలోని అంగన్‌వాడీలు కలిసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. స్పందించిన అయన అంగన్‌వాడీలకు ఎప్పటికి తోడుగా ఉంటామని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అంగన్ వాడీ కార్యకర్తలకు ఏర్పాటు చేసిన విందు భోజనం చేసి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : కలెక్టర్



కడప డిసెంబర్ 27 ప్రభాతవార్త

పేదల ఆర్థికాభివృద్ధికి.. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి పాటుపడుతోందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ విసి హాలులో.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి నెల జరిగే మొదటి స్పందన కార్యక్రమంలో మొదటి గంటలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తామన్నారు. ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటికలు ఏర్పాటు, అర్హులైన వారికి అసైన్డ్ భూములను కుడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో బోధనా సిబ్బందికి జీతాలు పెండింగ్ లేకుండా చూడాలని, ఎక్కడైనా పెండింగ్ ఉంటే లిస్ట్ ఔట్ చేయాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. రానున్న ఎన్నికల విధుల్లో భాగంగా.. విధించే బైండోవర్ కేసుల విషయంలో కూడా సున్నితంగా వ్యవ హరించాలన్నారు. ప్రతి అంశాన్ని పోలీసు రెవెన్యూ యంత్రాంగం జాగ్రత్తగా చేపట్టాలన్నారు. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకట కిషోర్ మాట్లాడుతూ.. దళితుల భూ సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించాలని కోరారు. దళిత మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయా లని కోరారు. కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్.డి.ఓ లు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, డిఎస్పీలు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, ఎస్సి కార్పొరేషన్ ఈఃడి డా.వెంకట సుబ్బయ్య, జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, ఎస్.ఎస్.ఏ. పిఓ డా. ప్రభాకర్ రెడ్డి, ఎల్డిఎం దుర్గ ప్రసాద్, కమిటీ సభ్యులు నాగన్న, గంగా భవానీ లు సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

### రూ.69కోట్ల అంచనాతో 17కి.మీ.ల స్ట్రామ్ వాటర్ డ్రైన్‌లకు భూమి పూజ

### ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు



కడప డిసెంబర్ 27, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని కడప నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం స్థానిక వై జంక్షన్ సమీపంలోని గురుకుల్ విద్యాపీట్ వద్ద రూ.69 కోట్ల అంచనావేయంతో 17 కిలోమీటర్ల స్ట్రామ్ వాటర్ డ్రైన్ లకు భూమి పూజ కార్యక్రమం ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా అంజాద్ బాషా మాట్లాడుతూ కడప నగర అభివృద్ధి లో భాగంగా కడప నగరాన్ని ఒక మంచి నగరంగా తీర్చిదిద్దాలనే ఆలోచనలో భాగంగానే అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈరోజు కడప నగరంలో మీ అందరి సహాయ సహకారాలతో నిర్వహించకపోవడం జరుగుతోందని అన్నారు. గతంలో వరద లు వచ్చిన సమయంలో తాను మేయర్ మోకాలి వరకు నీళ్లలో మునగడం స్టోవ్ వాటర్ డ్రైన్స్ ఎంత అవసరమో తెలిసిందని చెప్పారు. కష్టాలన్నీ తెలిసిన తర్వాత 23 స్ట్రామ్ వాటర్ డ్రమ్స్ సంబంధించి రూ.69 కోట్ల అంచనా వ్యయంతో 17 కిలోమీటర్లు స్టోన్ వాటర్ డ్రమ్స్ శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఒకటి రెండున్నర సంవత్సరాలు కోవిడ్ కారణంగా ఏదైతే ఆశించామో ఆశించిన స్థాయిలో చేయలేక పోయామని అన్నారు. కోవిడ్ తగ్గుముఖం పట్టిన తర్వాత నగరాభివృద్ధిని సుమారుగా రూ.2 వేల చిలుకు నిధులతో కలపనగరాభివృద్ధి జరుగుతోందని అన్నారు. కడప నగరానికి శాశ్వత నీటి పరిష్కారం చేయాలని ఆలోచనతో జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగిందని అన్నారు. జిల్లా అధికారులు పర్యవేక్షించిన తర్వాత శాశ్వత నీటి పరిష్కారం కొరకు ప్రస్తుతం టెండర్ల ప్రక్రియలో ఉందని చెప్పారు. టెండర్ల కొరకు ఎవరు ముందుకు రావడం లేదని, మరో మారు టెండర్ల కొరకు పిలుపునివ్వడం జరిగిందని చెప్పారు. కడప నగరంలో ఒక ఆహ్లాదకరమైన వాతావరణము ఉండాలని, గతంలో కడప నగరంలో ఒక చిన్న పార్కు కూడా లేకుండా ఉండేదని, ప్రస్తుతం ఉన్న పార్కులను కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి పార్కులో ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కడప నగరాన్ని పూర్తిస్థాయిలో సుందర నగరంగా తీర్చి దిద్దుతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నగర మేయర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య నెరవేరనున్నదని కడప నగరంలో వర్షాలు వస్తే ఇండ్లలోకి నీళ్లు రావడం జరుగుతుందని ఆ పరిస్థితి లేకుండా ఉండేందుకు జరుగుతోందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చర్యలకు నోచుకోక ప్రజలను ఇబ్బంది పెట్టడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టడం జరుగు తోందని ఇది శుభ తరుణమని అన్నారు. రాబోవు రోజుల్లో కూడా కడప నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. నగర మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ మాట్లాడుతూ కడప నగరంలో అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం 23 స్ట్రామ్ వాటార్ డ్రైన్స్, 17 కిలోమీటర్లతో నిర్మాణం చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తొలుత ఉప ముఖ్య మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ చేతుల మీదుగా రూ.69 కోట్ల అంచనా వ్యయంతో 17 కిలోమీటర్ల స్టోన్ వాటర్ డ్రైన్స్ నిర్మాణం పనుల కొరకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మల్లి కార్జున ఇతర కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, శివ కోటిరెడ్డి, రామ్ లక్ష్మణ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలకు కళ

## కనికరించిన కలెక్టర్

### పది రకాల అభివృద్ధి పనుల కోసం రూ.25 లక్షలు మంజూరు








రాజంపేట డిసెంబర్ 27,ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం కస్తూరిబా గాంధీ పాఠశాలకు అభివృద్ధి కళ వచ్చింది.మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి విజ్ఞప్తితో అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష్ కనికరించారు ఈ మేరకు ఆయన ప్రతిపాదనను ఆమోదించి పలు రకాల అభివృద్ధి పనులకు 25 లక్షల రూపాయలునిధులు మంజూరు చేసినట్లు మండల అధ్యక్షులు ముద్దా బాబుల్ రెడ్డి తెలాపారు. బుధ వారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడారు ఈ సందర్భంగా ఇటీవల జగనన్నకు చెబుదాం.కార్యక్రమానికి పుల్లంపేటకు వచ్చిన జిల్లాకలెక్టర్ దృష్టికి మండలంలోని కొన్ని ప్రధానమైన సమస్యలను బాబుల్ రెడ్డి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తక్షణమే వాటిని ఆమోదించి ముఖ్యమైన ప్రధాన సమస్యలను అభివృద్ధి చేసేందుకు తన వంతు నుంచి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ మేరకు ఆయన 25 లక్షల నిధులను కూడా తక్షణమే మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.దీంతో పుల్లంపేట మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు పది లక్షల రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. మరో ఐదు లక్షల రూపాయలు నిధులను పక్కనే ఉన్న మోడల్ స్కూల్ పుల్లంపేటకు కేటాయించడం జరిగింది అన్నారు.మండలంలోని అనాసముద్రం కొత్తపల్లెకు స్మశానం అభివృద్ధి కోసం ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం వాటితో పనులు చేపట్టడం జరిగిందన్నారు.అదేవిధంగా మండలంలోని కొత్తపేట స్మశానాలకు దారి ఏర్పాటు కోసం మరో ఐదు లక్షలు నిధులు ఏర్పాటు చేసి ఆ పనులు కూడా చేయడం జరిగిందన్నారు. ఇలాంటివి ఏవైనా ప్రధాన సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే ఇంకా అదనపు నిధులను కూడా కేటాయిసామని పుల్లంపేట మండలంలో మండల అధ్యక్షులు అభివృద్ధి కోసమే అహర్నిశలు పాటు పడుతున్నారని ప్రజల ద్వారా తెలుసుకోవడం ఎంతో హర్షణీయమని,కలెక్టర్ పుల్లంపేట మండలానికి నిధులు ఇచ్చేందుకు ఏమాత్రం వెనుకాడకుండా మంజూరు చేయడం మన మండలం చేసుకున్న అదృష్టమని బాబుల్ రెడ్డి తెలిపారు.ఎంతో కాలం నుంచి కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలికలు పడుతున్న అవస్థలు అంతా ఇంత కాదని కలెక్టర్ దృష్టికి ఈ విషయం వెళ్ళగానే తక్షణమే పది లక్షల రూపాయలు పాఠశాల అభివృద్ధి కోసం కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు.ప్రజలకు ప్రధానమైన సమస్యలు తీర్చేందుకుగాను పాఠశాలల అభివృద్ధి కోసం విద్యను అభ్యసించేందుకు ఎంతో తోడ్పాటును ఇవ్వడం విద్యను మెరుగు పరిచేందుకు ఆయన అన్ని విధాల ముందుండి మన మండలానికి పాఠశాలలకు అభివృద్ధి కోసం మంజూరు ఆయన తెలియజేశారు.

### అంగన్వాడీల సమ్మె నేపథ్యంలో

# గర్బిణీ బాలింతలకు ఇబ్బంది రాకుండా చూడాలి

### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాల కొండయ్య





రాయచోటి,డిసెంబర్27, ప్రభాత వార్త :

గర్బిణీ మరియు బాలింతలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య జిల్లా కలెక్టర్లకు సూచించారు, బుధవారం సాయంత్రం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాల కొండయ్య అంగన్వాడీల సమ్మో నేపథ్యంలో తీసుకోవాల్సి న చర్యల గురించి అన్ని జిల్లా కలక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడేతూ అంగన్వాడీలకు దేశంలోనే మెరుగైన జీతాలు ఇస్తున్నామని వారు సమ్మో విరమించాలని కోరారు. ఉత్తమమైన జీతాలే కాకుండా చాలా ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్నాయన్నారు. అంగన్వాడీల సమ్మె నేపథ్యంలో బాలింతలకు మరియు గర్బిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరిష పియస్ బాలింతలకు, గర్బిణీ స్త్రీలకు వైద్య సంబంధింత సేవల కొరకు గ్రామాల్లోని ఆరోగ్య వైద్యశాల, ప్యామిలీ డాక్టర్లు తదితర ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. గర్బిణీ స్త్రీలకు బాలింతలకు పోషకాహార సవసరాలు తీర్చేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఐసిడియస్ అధికారులను ఆదేశించారు.

### సోమశిల జలాలను

# లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా బద్వేలుకు తెస్తాం



బద్వేలు, డిసెంబరు 27 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం అధికారంలఽ వచ్చి 5 సంవత్సరాలు గడిచినా నియోజకవర్గంలో సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించలేదంటే పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు, రైతులు, నిరుద్యోగులు విన్నవించిన సమస్యలను అధ్యయనం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని టీడీపీ యువనేత రితేష్‌రెడ్డి అన్నారు. పల్లెపల్లెకు రితీష్ అన్న పాదయాత్ర 21వ రోజు గోపవరం మండలం, బ్రాహ్మణపల్లెలో ముగింపు సందర్భంగా పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రితేష్‌రెడ్డి మాట్లాడుతూ సోమశిల వెనుక జలాల ను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోపవరం, అట్లూరు, బద్వేలు, బి.కోడూరు మండలాలకు నీరందించేందుకు టీడీపీ హయాంలో జీవో తీసుకువచ్చామని అయితే వైసీపీ అధికారంలోకి వచ్చి ఆ జీవోను తుంగలో తొక్కి తాము 2 టీఎంసీల నీటిని అందిస్తామని ఉత్తర ప్రగల్బాలు పలికి ఆ హామీకి తిలోదకాలు ఇచ్చారన్నారు. గోపవరంలో సెంచరి ప్లై వుడ్‌ను ప్రారంభించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి ఈ హామీ గురించి పట్టించుకోకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.తాను నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రలు ఎన్నో సమస్యలు తన దృష్టికి వచ్చాయని గ్రామాభివృద్ధితోనే దేశాభివద్ధి అని ఈ ప్రబుత్వానికి తెలియదా అని ఏ గ్రామంలో చూసినా సమస్యలు వెల్లవులా వస్తున్నాయని, తాను ప్రణాళిక చేపట్టి ఈ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. వచ్చే ఎన్ని కల లో టీడీపీని గెలిపించాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ పాద యాత్రలో తన వెంట నడిచిన కార్యకర్తలకు, నాయకులు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమె ్మల్యే విజయమ్మ, రితేష్ భార్య కైవల్యా రెడ్డి, రోశన్న , రంతుగోపాల్, ప్రసాద్‌రెడ్డి, వెంగళరెడ్డి, కొంకుల రాంబాబు , తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, ఝాన్సీ, లక్ష్మిదేవి, సునీత, శివమ్మ, గోపవరం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

#### ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 150 సీట్లు సాధిస్తాం : ఎమ్మెల్యే ఆనం

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ , జనసేన సంయుక్తంగా 150 సీట్లు తగ్గకుండా అధికారం చేపడతామని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసీపీకి గడ్డుకాలం ఏర్పడిందన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు, సొంతపార్టీ కార్యకర్తలే విసిగిపోయారన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించకుండా అభ్యర్థులను మార్చినంత మాత్రాన గెలుపు ఉంటుందా మార్పు కొరకు ఏ ప్రతిపాధన తీసుకువస్తున్నారని ప్రశ్నించారు. సొంత నియోజకవర్గంలో కార్యకర్తలు నిరుత్సాహంగా ఈసారి అధికారం రావడం కల్ల అని చెప్పకోవడం జరుగుతుందన్నారు. వైసీపీ అధికారం లోకి రావాలంటే ముందుగా వైసీపీ పార్టీ అధ్యక్షునిగా జగన్‌ను మార్చాలన్నారు.

### ఉద్యాన పరిశోధన కేంద్రానికి

# ఒక్క రూపాయి విడుదల చేయని ప్రభుత్వం

### - అడుగు ముందుకు పడని ఉద్యానవన పరిశోధన కేంద్రం అభివృద్ధి

ప్రతినిధి డిసెంబరు 27, ప్రభాతవార్త:



ఎంతో ఉన్నత ఆశయంతో తెదేపా ప్రభ్యుం హయాంలో మంజూరైన ఉద్యానవన పరిశోధన కేంద్రం అభివృద్ధి ఒక్క అడుగు ముందుకు పడలేదు. గత ఐదేళ్లుగా యూనివర్శిటీ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు. ఇతర ప్రాంతాలకంటే తక్కువ ఉష్ణోగ్రతలు ఏడాదిలో అత్య ధిక సమయం చల్లటి వాతావరణ పరిస్థితులు ఉంటాయనే రాయలసీమ ప్రాంతంలోని పండ్లు పూల తోటలపై పరిశోధనల కోసం బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం దిగువన ఉద్యానవన పరిశోధన కేంద్రం ఏర్పాటు చేస్తూ 2018 మే 2న గత టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిశోధన కేంద్రం కోసం కోటావూరు బయప్పగారిపల్లె పంచాయతీలలో పరిధిలోని ప్రభుత్వ డీకేటి పట్టా భూములను 88.89 ఎకరాలను సేకరించారు. ఈ సభూములు కాపాడుకోవడం కోసం రాష్ట్రీయ వికాస్ యోజన పథకం నుంచి రూ.50లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రహరీగోడ నిర్మాణం దాదాపు 90 శాతం పూర్తయింది. అంతకు మించి అభివృద్ధికి అడుగు పడలేదు. రాయలసీమ రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఉద్యానవన పంటలకు సంబంధించి కొత్త వంగడాల సృష్టికి ఇక్కడ అనుకూలమని ఈ ప్రాంతంలో టమోట, బీర, కాకర, బీన్స్, వంకాయ తదితర కూరగాయలు పంట సాగు అధికం. కనుక తక్కువ రోగ రహిత కలిగిన పంటలపై పరిశోధించడానికి ఈ పరిశోధన కేంద్రంగా ఉపయోగపడుతుందని అటు భ్రుత్వం, ఇటు శాస్త్రవేత్తలు ఒక అభిప్రాయానికి రావడం వలన ఇక్కడ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు బీజం పడింది. పరిశోధన కేంద్రం మంజూరు కావడం భూముల సేకరణ ఒకరిద్దరు శాస్త్రవేత్తలునియామకం జరిగింది. మినహా మరి ఏ అభివృద్ధి జరగలేదు. పరిశోధన కేంద్రానికి అవసరమైన కనీస మౌలిక వసతులు లేవు. భవన వసతులు లేవు. ఎలాంటి అభివృదద్ధి జరగకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన పరిశోధన పనులు మొదలే కాలేదు. శాస్త్రవేత్తలలో ఒకరు తిరిగి వెళ్లిపోగా ఒక శాస్త్రవేత్త మాత్రం పరిశోధన కేంద్రానికి సేకరించి భూములకు ఎదురుగా గల పట్టు పరిశ్రమ శాఖకు చెందిన బీజాక్షేత్రంలోని ఓ గదిలో ఉంటున్నాడు. ఆ గదికి కనీసం పరిశోధన కేంద్రం బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. చీడ పీడల నివారణ అధిక దిగుబడులు సాధించడం కొత్త వంగడాల సృష్టి కోసం రైతులకు ఉద్యానవన పంటల సాగు మరింత ఆదాయం లభించే పంటలుగా పరిశోధనలు చేయడానికి మంజూరైన పరిశోధన కేంద్రం భూముల సేకరణ ప్రహరీగోడ నిర్మాణానికి పరిమితమైంది. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అభివృద్ధి చేయాలని పలువురు రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## కుప్పకూలిన సీసీ

పెండ్లిమర్రి, డిసెంబరు 27, ప్రభాతవార్త:

మండలంలోని వెలుగు కార్యాలయంలోసీసీగా పనిచేస్తున్న గోపాల్ బుధవారం యథావిధంగా విధులకు హాజరయ్యారు. ఉన్నట్లుండి తమ కుర్చీలో నుంచి కుప్పకూలి కింద పడ్డాడు. గుర్తించిన సిబ్బంది 108 వాహనంలో కడప సన్ రైజ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నారు. సిబ్బంది ఆయన ఆరోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## వైభవంగా శ్రీనివాసుని కల్యాణం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

కడప నగరం బ్రాహ్మణవీధిలో ఉన్న శ్రీరాఘవేంద్ర స్వామి సన్నిధిలో మంగళవారం శ్రీభూదేవి శ్రీదేవి సమేత శ్రీనివాస కల్యాణం వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం డిసెంబరు మాసంలో శ్రీనివాసుని కల్యాణం జరిగేది. అయితే గత మూడు సంవత్సరాలుగా కోవిడ్ కారణంగా కల్యాణం చేయలేదు. తిరిగి ఈ ఏడాది అందరి సహాయ సహకారాలతో పీఠాధిపతి విద్వాన్ ఆచారి సిద్దవటం కృష్ణారావు కుటుంబ సభ్యులు బద్రీనాథ్, కృష్ణ ప్రసాద్, భానుజారావ్ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మహిళా భక్తులు చేసిన కోలాటం భక్తులను ఆకట్టుకున్నాయి. లోకకల్యాణార్థం అందరి క్షేమం ఆరోగ్యం ఆయుష్షు అన్ని కలగాలని ఈ కార్యక్రమాన్ని చేశామన్నారు. కల్యాణం అనంతరం భక్తులకు అక్షింతలు, తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగిందన్నారు.

## కడప జోన్ ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా చెంగల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ



కడప వైద్యవిభాగం, డిసెంబరు 27, ప్రభాతవార్త

కడప జోన్ ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టరడుగా పదవీ బాధ్యతలను టి.చెంగల్ రెడ్డి మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఉభయతుల్లా, జోనల్ సహాయ కార్యదర్శి శ్రీరామ్ నాయక్, ఎంసీ మెంబర్లు గోపాల్, వినోద్, సత్యసాయి జిల్లా కార్యదర్శి షబ్బీర్, కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగముని, సుధాకర్, ఛైర్మన్ రామిరెడ్డి, అనంతపురం జిల్లా కార్యదర్శి ప్రతాప్ నారాయణ, నంద్యాల జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రావు, అన్నమయ్య జిల్లా కార్య దర్శి సీపీఎం రాజు, సంయుక్త కార్యదర్శి దాస్వి డిపో సెక్రటరీ శ్రీనివాసులు, వివిధ డిపోల నుంచి డిపో అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా దర్బార్ బాషా

రాయచోటి రూరల్, డిసెంబరు 27, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా రాయచోటి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు దర్బార్ బాషాను నియమిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఉత్త ర్వులు జారీ చేశారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభ్యర్థుల విజయంతో పాటు పార్టీ బలోపేతానికి విస్తృత సేవలు చేసినందుకు ఆయనకు ఈ పదవి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహక రించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలి పారు. ఈ పదవికి ఎటువంటి విమర్శలు లేకుండా భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## పాఠశాల విద్యలో విప్లవం తెచ్చిన జగనన్న: ఎంపీపీ

రాయచోటి,డిసెంబర్27, ప్రభాత వార్త :



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాఠశాల విద్యలో డిజిటల్ విప్లవాన్ని తీసుకు వచ్చారని వీరబల్లి మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్ర నాథరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎంపీపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పాఠశాల విద్యలో నూతన విప్లవాన్ని తీసుకువచ్చారన్నారు. నాడునేడు తో పాఠశాలలోని మౌళిక వసతులను కల్పించడమే కాకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు రుచికరమైన పోషకాహారంతో కూడిన జగనన్న గోరుముద్దలు తీసుకువచ్చారన్నారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను నోటు పుస్తకాలను డిక్షనరీలను 3జతల బట్టలను, బూట్లను సాక్సులను పంపిణీ చేశారన్నారు. అనంతరం పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పరిశీలించారు. కార్యక్రమమంలో వీరబల్లి ఎంపీడీఓ మల్లీశ్వరి,జెడ్పీటీసీ శివరాం గౌడ్, పంచాయితీ సెక్రటరీ చంద్రుడు, ఎస్ఐ చంద్రమోహన్, వైసిపి సీనియర్ నాయకుడు ధర్మారెడ్డి, సుబ్బరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు నేరుగా సంక్షేమ పథకాలు జగనన్నతోనే సాధ్యం

రాజుపాళెం,డిశంబరు27,ప్రభాతవార్త



మండల పరిధిలోని పర్లపాడు గ్రామంలో బుదవారం మానమ్మకం నువ్వే జగన్,ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం వైసిపి నాయకులు కసిరెడ్డి మధుసూధన్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగినది. గ్రామంలో వైసిపిపార్టి జెండాను గ్రామ సచివాలయ కన్వీనర్ పరిమళ, ఎంపిటిసి సభ్యురాలు ప్రవల్లికలు ఎగురవేశారు. సచివాలయంలో జగనన్నపాలనలో గ్రామానికి వచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ది నిధులు ప్రత్యక్షంగా,పరోక్షంగా వచ్చిన నిధుల పట్టిక పలకం ను వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు ఆవిక్షరించారు.అనంతరం సమావేశం నిర్వహించి జగన్న పరిపాలన విశేషాలు, ప్రజలకు జరిగిన అభివృద్ది,ఎన్నికల మేనిపేస్టోలో చెప్పిన విధంగా అమలు జరిగిన విధానం, పార్టిలకు అతీతంగా, వర్గాలకు సంబందంలేకుండా అర్హులకే సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు ఎవరన్నా ఉన్నారంటే మన ముఖ్యమంత్రి జగనే అని పలువురు తెలిపారు. మనకు జగనే ఎందుకుకావాలో వివరించారు. ఈకార్యక్రమంలోవైసిపి నాయకులు వెలవలి శేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, జగదీశ్వరరెడ్డి, వెంకటరామిరెడ్డి, సిద్ధిరమణారెడ్డి, శివనాగిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి ,కార్యదర్శి శ్రీనివాసులు అధికారులు పాల్గొన్నారు.

## మినీ గ్రంథాలయం తనిఖీ



చాపాడు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామం నందు బుధవారం పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని గ్రంథాలయాధికారి శివశంకర్ రెడ్డి తనిఖీ నిర్వహించారు. ఈ సంధర్భం గా పాఠకులను వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిడిసి రవిశంకర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## పిరమలై కలర్ కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలి

– మేయర్ సురేష్‌బాబు వినతి



కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 60వేల మంది జనాభా కలిగిన పిరమలై కలర్ కులాన్ని ఏపీ రాష్ట్ర గెజిట్‌లో చేర్చి మా కులానికి కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని పిరమలై కలర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ తేవర్, ఉపాధ్యక్షుడు సౌందర్యరాజ్, సంచార అర్ధ సంచార విముక్తి జాతర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి మనోజ్‌కుమార్, 37వ డివిజన్ వైకాపా ఇన్‌ఛార్జి సమ్మెట బసవరాజులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం కడప నగర మేయర్ కె.సురేష్‌బాబును కలిసి వినతిపత్రాన్ని అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏళ్లు దుస్తున్నా పిరమలై కలర్ కులస్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా పిల్లల చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కరునించి పిరమలై కలర్ కులస్థులను ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిరమలై కలర్ రాష్ట్ర కోఆర్డినేటర్ బాలు తేవర్, జిల్లా అధ్యక్షులు బంగారం, రాష్ట్ర కోశాధికారి తంగా పాండి, జిల్లా సెక్రటరీ రవీంద్రన్, జిల్లా ట్రెజరర్ తుంగా పాండి, వైస్ ప్రెసిడెంట్ శేఖర్, మహిళలు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.

## కులం పేరుతో విభేదాలు సృష్టించడం సరికాదు




కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త

కులం పేరుతో కులస్థుల మధ్యనే విబేధాలను టీడీపీ నాయకులు సృష్టిస్తున్నారని బలిజ సంఘం నేతలు నారాయణస్వామి, రాము, తోట కృష్ణ, పత్తి రాజేశ్వరిలు ధ్వజమెత్తారు. బలిజ కులస్థులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించి న్యాయం చేశారన్నారు. బుధవారం కడప కార్యా లయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ తెదేపాలోనే బలిజలకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. సొంత లబ్ధి కోసం పని చేస్తున్నారని కార్పొరేటరడుగా గెలవలేని వ్యక్తి ఆకాశరామన్న ఉత్తరం పేరు చెప్పి కులస్థుల మధ్య విబేధాలు సృష్టిస్తున్నారని టీడీపీ నేత హరిప్రసాద్‌నుద్దేశించి ఆరోపణలు చేశారు. గత టీడీపీ హయాంలో ఎన్నికలకు రెండు రోజుల ముందు మాత్రమే అడా ఛైర్మన్‌గా హరి ప్రసాద్‌కు ఇచ్చారని టీడీపీ నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేసిన దుర్గాప్రసాద్ సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడా ఛైర్మన్‌గా సింగసాని గురుమోహన్‌కు ఇచ్చారన్నారు. తెదేపాలో బలిజలకు స్థానం లేదని కేవలం రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కృష్ణా సర్కిల్‌లో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబులు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సుదర్శన్ రాయల్, చెన్నం శెట్టి మురళీ, సత్యనారాయణ, శివకేశవ, కేకే కృష్ణ హరి, రాధా కీష్ణ, మల్లేశ్వరి, నరసింహులు, భద్రుడు, వెంకట్, సుబ్బయ్య, వెంకటేష్, రగు, సాంబయ్య, ఉమామహేశ్వరి, కోఆప్షన్ సభ్యురాలు పత్తి రాజేశ్వరి, కార్పొరేటర్లు రెడ్డిప్రసాద్, మల్లికార్జున, కిరణ్ పాల్గొన్నారు.

## మహాసభను జయప్రదం చేయండి

కడప కార్పొరేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు దొప్పలపూడి ఈశ్వర్ కోరారు. బుధవారం కడప నగరపాలక సంస్థలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ సమస్యలపై అవగాహన కోసం జనవరి 7న విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రం నందు రాష్ట్ర స్థాయి మహాసభ జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మినిస్టీరియల్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఆఫీస్ సబార్డినేట్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సిబ్బంది, డ్రైవర్లు, వాటర్ సప్లై ఎలక్ట్రికల్ ఉద్యోగులతో కలిసి కృషి చేయడానికి అసోసియేషన్ అక్టోబరు 14న ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రదాన కార్య దర్శి అక్కరబోయిన అప్పలరాజు, వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్‌రెడ్డి, నగర పాలక సంస్థ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ షకీల్ అహ్మద్, జనరల్ సెక్రటరీ రవిబాబు, ట్రెజరర్ లూకరాజు, ఇతర నాయకులు శ్రీరాములు, షరీఫ్, రెవెన్యూ ఆఫీసర్ భాస్కర్‌గౌడ్, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, సూపరింటెండెంట్ గుర్రప్ప పాల్గొన్నారు.

## టీడీపీలో చేరికలు..



కడప వైద్యవిభాగం, డిసెంబరు 27, ప్రభాతవార్త

నగరంలోని ఐటీఐ సర్కిల్‌లోని రెడ్డీస్ టీ హౌస్ వద్ద సుబ్బారెడ్డి పాలెంపల్లె 46వ డివిజన్ జాకీర్ ఆధ్వర్యంలో విశ్వనాథ్‌రెడ్డి, సింగారెడ్డి దశధారరామ్‌రెడ్డి, టీ హౌస్‌ఓనరు పగల రఘురామ్‌రెడ్డి, గోసుల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పిబాల కృష్ణారెడ్డి, కొర్రపాటి పవన్ చౌదరి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో తెదేపా నేతలు



కడప వైద్యవిభాగం, డిసెంబరు 27, ప్రభాతవార్త

నగరంలోని మున్సిపల్ కార్మికుల నిరవదిక సమ్మెలో బుధవారం తెదేపా మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి పాల్గొని తెదేపా తరుపున వారికి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఓట్లు వేయించుకొని వారిని చివరకు నడిరోడ్డుమీదకు వేశాడన్నారు. ఈ ప్రభుత్వం ఇచ్చే జీతాలు చూస్తే చాలీ చాలక, రెండు పూటల కూడా తినే పరిస్థితి లేదన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ గుడి మాజీ ఛైర్మన్ బోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, 6వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ల శివ, కడప తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసమేనా నాయకుల మాటలు

మైదుకూరు రూరల్, డిసెంబర్ 27,ప్రభాతవార్త:



మైదుకూరు మండలంలోని తిప్పిరెడ్డిపల్లి, ముదిరెడ్డి పల్లి, చెరువు లకు లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా నీటిని నింపుతామని 2014 వ సంవత్సరం నుండి అప్పటి తెలుగు దేశ ప్రభుత్వం ఇప్పుడు పరిపాలిస్తున్న వైఎస్సార్ ప్రభుత్వం హామీల మీద హామీ ఇచ్చారు.రాజకీయ లబ్ది కోసమేనా మాటలు మాట్లాడడం. ఆచరణలో పది సందత్సరాలు అవుతున్న అమలు చేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే రైతు సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామాల రైతులుతో కలిసి ఉద్యమిస్తుందని రైతు నాయకుడు ఏ.వి రమణ అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సేవాసమితి నియోజకవర్గ అధ్యక్షులు మాడిశెట్టి సహదేవుడు,నియోజకవర్గ నాయకులు పుష్ప రాజ్,రైతులు పోకల రామయ్య,కొండిశెట్టి సిద్దయ్య పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు సమాయత్తం కండి : సిపిఐ

మైదుకూరు డిసెంబరు 27,ప్రభాతవార్త



లౌకిక ప్రజాసౌమ్య పరిరక్షణ కోసం,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం,సమగ్రాభివృద్ధి కోసం పార్టీ శ్రేణులు ప్రజా పోరాటాల కోసం సమాయత్తం కావాలని బుధవారం స్థానిక డిసియల్ కల్యాణ మండపంలో సిపిఐ జిల్లా స్థాయి వర్క్‌షాప్ ప్రారంభంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఒబులేసు పిలుపునిచ్చారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి నిరంకుశ ఫాసిస్టు చర్య లను ముమ్మరం చేసిందని.నల్లదనం వెలికితీత,ఏడాదికి కోటి ఉద్యోగాల కల్పన లో విఫలమయ్యారని, సాగు చట్టాల పేరుతో ఇటు రైతులను అటు వినియోగ దారులను ఏకకాలంలో నిలువునా దోపిడి చేసే చీకటి ఒప్పందాలను ఢిల్లీ రైతాంగ పోరాటం బద్దలు కొట్టి సాగు చట్టాలను రద్దుచేయించింది. కార్మిక చట్టం పోరాడి సాధించుకున్న పనిగంటలు, హక్కులను కాలరాస్తు కార్పోరేట్ కంపేనీల దోపిడికి ద్వారాలు తెరుస్తూ చట్టాలు చేసింది, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతూ చివరకు మన విశాఖ ఉక్కును కూడా ప్రభుత్వ ప్రవేటు పరం చేయడానికి పూను కున్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు ఒకటేనంటు వితండవాదం చేస్తూ పారి శ్రామిక రంగా న్ని, నిర్మాణ రంగాన్ని, కుదేలు చేసింది. అనంతరం సిపిఐ సిని యర్ నాయకులు పల్లవోలు చంద్రాయుడు జెండా ఆవిష్కరించగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏల్, నాగసుబ్బారెడ్డి, యం.వి. సుబ్బా రెడ్డి, పి.చంద్రశేఖర్, పి.శ్రీరాములు, ఏ.వి.శివరాం, పి.భాస్కర్, పీరయ్య, షావలి పాల్గొన్నారు.

## ఐపిఎస్‌జిఎం-2023లో గౌతమి మహిళా కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా పాలిటెక్నిక్ విద్యార్ధినిలు ఈనెల 21, 22 తేదీల లో కడపలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్ మీట్‌లో ప్రతిభ కనబరిచినట్లు గౌతమి మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్‌రావు తెలిపారు. అందులో వాలీబాల్, టేబుల్ టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్ క్రీడల్లో రన్నర్స్‌గా విజయం సాధిం చారన్నారు. స్పోర్ట్స్‌లో 200మీటర్ల పరుగుపందెంలో గురుహర్షిత ప్రథమ స్థానం సాధించిందన్నారు. 100మీటర్ల పరుగుపందెంలో ప్రణతి, మల్లేశ్వరి, వెంకటశిరీష రమాదేవి ద్వితీయస్థానం సాధించారు. 800మీటర్లలో రమాదేవి తృతీయస్థానం సాధించినట్లు వివరించారు. లాంగ్ జంప్ హైజంప్ నందు మల్లేశ్వరి అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమస్థానం కైవలం చేసుకుందన్నారు. ఈ సంధర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్ధినిలను కళాశాల కరస్పాండెంట్ సి.బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో డైరెక్టరు శైలూష, ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామసుబ్బమ్మ, ఫిజికల్ డైరెక్టర్ జి.ఓబయ్య వివిధ విభాగ అధిపతులు, అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన వరద

ప్రొద్దుటూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు జీతాలు పెంచాలంటూ సమ్మెకు దిగిన నేపథ్యంలో ప్రొదుటూరు మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేపట్టారు. అందులో భాగంగా బుధవారం మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల ధర్నా శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. న్యాయబద్ధమైన కార్మికుల పోరాటంలో వారి వెంట ఉంటానంటూ హామీ ఇచ్చారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వరద డిమాండ్‌చేశారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేరేం త వరకు తమ పోరాటం ఆగదని వరద హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లు ఇంటి ముందర అంగన్వాడీల ధర్నా

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:



అంగన్వాడీ కార్యకర్తలకు చీర–సారే పంచిన కుటుంబం తమదని, రిటైర్మెంట్ నాడు రూ.50వేలు కాదు రూ.2లక్షలు అంగన్వాడీలకు చెల్లించాలని డిమాండ్ చేసిన వ్యక్తి తానని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు అంగన్వాడి కార్యకర్తలు సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఇంటి ముదల భైఠాయించి నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ తక్షణం, జీతభత్యాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లుకు వినతిపత్రం ఇచ్చి తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అంగన్వాడీలకు వస్తున్న జీతభత్యాలు సరిపోవు అనటం తన వ్యక్తిగత అభిప్రాయంగా పేర్కొంటూ, వైసీపీ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమేనని, అలాంటి నేపథ్యంలో అంగన్వాడీలకు తమ ప్రభుత్వం మొండి చేయి చూపదని, 16రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరసనలు తమ దృష్టికి వచ్చాయని, అంగన్వాడిల జీతం పెంచాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని, అయితే కాస్త సమయం పడుతుందని ఆయన హామీ ఇవ్వడంతో అంగన్వాడీలు ధర్నాను విరమించారు. ధర్నాలో అంగన్వాడి యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, విజయ, నాగలక్ష్మి, పద్మ, గురుదేవి, నిర్మల రాణి, సువార్తమ్మ, సునీత, రామసుబ్బమ్మ పాల్గొన్నారు.

## కుష్ఠువ్యాధిపై అవగాహన ర్యాలీ

రాజంపేట అర్బన్, డిసెంబరు 27 ప్రభాతవార్త

కుష్ఠువ్యాధి పట్ల ప్రజల్లో ఒక విధమైన అభిప్రాయం ఉందని అది ఏమాత్రం నిజం కాదని, అంటువ్యాధి అసలు కాదంటూ బుధవారం రాజంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఉస్మాన్‌నగర్ సచివాలయం పరిధిలో ఈ ర్యాలీలో ఈడిగపాళెం, హరిశ్చంద్రనగర్‌లో వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌజన్య ర్యాలీకి నేతృత్వం వహించారు. ఎవరికైనా శరీరంపై ఎరుపు రంగు, రాగిరంగు, ఇటుకరంగు, పాలిపోయిన స్పర్శలేని పొడలు, లేక మచ్చలు ఉన్నట్లు అయితే స్థానిక ఎఎన్ఎం, ఆశావర్కర్‌కు చెప్పాలన్నారు. కుష్ఠువ్యాధి నివారణ వారోత్సవాలు నేటి నుండి జనవరి 12 వరకు నిర్వహిస్తామన్నారు. కుష్ఠువ్యాధి నివారణకు ఎండిటి మందులతో పూర్తిగా నయమవుతుందని, ఫిజియో థెరపిస్టు డిబి గుర్రప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్‌చైతన్య, స్థానిక వైసిపి నేత షేక్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జవారిపల్లె రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం బొజ్జవారిపల్లె గ్రామంలోని రామాలయ పునర్ని ర్మాణానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామ పెద్దలకు ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఇచ్చిన మాట మేరకు బుధవారం ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి చేతులమీదుగా గ్రామసర్పంచ్ రమణారెడ్డి, గ్రామ పెద్దలకు అందించారు. ఈ సంధర్భంగా రాచమల్లు రమాదేవి మాట్లాడుతూ తన భర్త పదిమందికి పాటుపడుతూ దేవాలయ నిర్మానాలకు, కళ్యాణ మండపాలకు ఆర్థిక సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ సర్పంచ్ రమణా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రకటించిన విధంగా ఆర్థిక సహాయం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ శాఖ ద్వారా రామాలయ నిర్మానానికి రూ.16లక్షలు మంజూరు చేపించారని తెలిపారు. ఈ సంధర్భం గా ఎమ్మెల్యే రాచమల్లుకు గ్రామ పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద,, సోములవారిపల్లె పంచాయతీ సర్పంచ్ మోపూరిప్రశాంతి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండా ధనలక్ష్మి, జిల్లా వైసీపీ మహిళా ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల పద్మ, బొజ్జవారిపల్లె ఎంపిటిసి మాధవి, మాజి ఎంపీ టిసి హేమలత, కన్వీనర్లు ఫక్రుద్దీన్, వెంకటరమణ, వెంకటసుబ్బారెడ్డి, ఆలయ పెద్దలు చెన్నారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాబు రావు, ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, సుబ్బరామిరెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలలో తమ గుర్తింపును చాటుకోవాలి

ముద్దనూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో రెండవ రోజు ముద్దనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ హైస్కూల్ నందు పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా రెండవ రోజు ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు పద్మనాభరెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో యువకులు, ఉత్సాహవంతులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి సుబ్బా రావు, పంచాయతీ సెక్రటరీలు వీరభద్రుడు, సుమలత, జూనియర్ అసిస్టెంట్ పి.విజయ భాస్కర్, పిడి మాధవ రెడ్డి, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధి వరదతోనే సాధ్యం

ప్రొద్దుటూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు, ప్రొద్దుటూరు అభివృద్ధి వరదతోనే సాధ్యమని టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక 31వ వార్డు నేతాజి నగర్‌లో నిర్వహించిన బాబుష్యూరిటి–భవిశ్యత్తుకు గ్యా రెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యే నంద్యాల వరదరాజులరెడ్డితో పాటు ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో సంక్షే మ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంక టేశ్వర్లు, స్థానిక నాయకులు చీమల శివారెడ్డి, మార్తల గురివిరెడ్డి, చీమల రవి శంకర్‌రెడ్డి, చీమల రాజ శేఖర్‌రెడ్డి, గోపిరెడ్డి అంకిరెడ్డి, శేఖర్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వద్దిరెడ్డి, నామ మునిరెడ్డి, బాలిరెడ్డి, దస్తగిరి, ఆవుల కృష్ణారెడ్డి, రంగస్వామి, తమటం రామ సుబ్బారెడ్డి, మందాడి గురివిరెడ్డి, ద్వార్శల వెంకటరామిరెడ్డి, మార్తల నారాయణ రెడ్డి, మునిరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, గురుతేజారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, సోమాబాలయ్య, మహబుబ్‌బాష, పాములేటి నరసింహులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపీడీఓకు వినతి

చిన్నమండెం, డిసెంబర్ 27(ప్రభాతవార్త):

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ బుధవారం ఎంపీడీఓ శేఖర్‌నాయక్‌కు మండల వ్యాప్తంగా గల వాలంటీర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్స్ స్వచ్ఛంధ సేవ కాకుండా ఏపీ సీఓఎస్‌లో ఉన్న ఔట్‌సోర్స్ లేదా కాంట్రాక్టు ఉద్యోగుల వలే మమ్మల్ని గుర్తించి మాకు కూడా ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం స్టాఫ్ వలే మమ్మల్ని కూడా రెగ్యులర్ చేయాలని, వలంటీర్ వ్యవస్థ ప్రభుత్వాధీనంలో ఉండాలన్నారు. వాలంటీర్లకు కనీసం నెలకు రూ.18 వేలు ఇవ్వాలని, కనీసం రోజుకు రూ.600 ఇవ్వాలని కోరారు.

## 2వ రోజు సమ్మెలో నిరసన తెలిపిన కార్మికులు

బద్వేలు, డిసెంబరు 27 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి తమకు వచ్చి న హామీలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబరు 7 ప్రకారం 18,500/లు ఇవ్వాలని స్కిల్డ్, సెమిస్కిల్డ్, వేతనాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. 65 మంది మున్సిపల్ కార్మికులు సమ్మెకు వెళ్లారన్నారు. ఈ సమ్మెకు పలువురు ప్రజాసంఘాల నాయకులు తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సి పల్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలే టీడీపీ అజెండా

బద్వేలు, డిసెంబరు 27 ప్రభాతవార్త

రానున్న కాలంలో టీడీపీ చేపట్టబోయే ప్రజాసంక్షేమ పథకాలే తమకు ప్రధాన అజెండా అని ఆ పథకాలే తమను గెలిపిస్తాయని మాజీ ఎమ్మెల్యే విజ యమ్మ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం గోపవరం మండలం రామపురం లో బాబు ష్యూరిటి– భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ఆమె కరపత్రాలు పంచు తూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీకి కాలం చెల్లిందని ఎక్కడ చూసినా వైసీపీకి వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమదే గెలుపు అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో బద్వేలు మాజీ శాసనసభ్యులు విజయమ్మ, మైనార్టీ మహిళా కార్యదర్శి హబీబున్నిసా, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లక్ష్మిదేవి, కౌన్సిలర్ సునీత,

## ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు దీక్షలు ఆగవు

### ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

రాయచోటి,డిసెంబర్27, ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు మా దీక్షలు ఆగవంటూ అంగన్వాడీ టీచర్లు ఆయాలు బుధవారం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కార్యాలయాన్ని ముట్టడించారు. 16 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ దీక్షలు చేస్తున్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. పని వేళలు 8గంటలైతే ఆర్‌లైన్ చేయాలనే నెపంతో మరో ఎనిమిది గంటలు అధనంగా పని చేసుకుంటూ అంగన్వాడీలను మోసం చేస్తున్నట్లు అరోపించారు. తమ న్యాయమైన డిమాండ్లలో భాగంగా వేతనం 26వేలుగా ప్రకటించడం, సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు గ్రాట్యూటిని అమలు చేయడం, సర్వీస్‌లో చనిపోతే వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం తో పాటు భీమా ను కల్పించడం మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చడం, హెల్పర్లను వర్కర్లుగా గుర్తించడం గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంమలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# తెదేపాను ఆదరించండి

– మీకు నేను అండగా ఉంటా

– టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, డిసెంబరు 27, ప్రభాతవార్త:



రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించండి మీకు నేను అండగా ఉండి సంక్షేమ పథకాలు అందిస్తానని పీలేరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మేడికుర్తి పంచాయతీలో కిశోర్‌కుమార్‌రెడ్డి బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ఓబులేసు పురం, కుమ్మరపల్లె, మేడికుర్తి, ఆశాదివారిపల్లె, గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి తెదేపా అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. మేడికుర్తి పంచాయతీకి వచ్చిన కిశోర్‌కుమార్‌రెడ్డిని కలికిరి మండలం రైతు సంఘం అధ్యక్షుడు సురేష్‌కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ కురభసంఘం ఛైర్మన్ బి.జనార్ధన్‌గౌడ్, మాజీ సర్పంచ్ గౌస్ బాషా, మేడికుర్తి పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు పూర్ణచంద్ర యువ నాయకులు రాఘవేంద్ర యాదవ్‌ల ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, తెదేపా సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, ఆర్.మల్‌రెడ్డి, ఎర్రమరెడ్డి, కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అగస్తీశ్వర్, టీడీపీ మహిళా నాయకురాలు రోజా, నాయకులు వెంకట నారాయణరెడ్డి, చీకటిపల్లె మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఎం.ఆనంద్‌రెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చింతల హామీని నెరవేర్చిన వైసీపీ సీనియర్ నాయకుడు

కలికిరి, డిసెంబరు 27, ప్రభాతవార్త:



మండలంలోని గుట్టపాలెం పంచాయతీ దిగువకమ్మ వారిపల్లెలో ఇటీవల పీలేరు నియోజకవర్గానికి చింతల రామచంద్రారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని ఎట్టకేలకు గుట్టపాలెం పంచాయతీ సీనియర్ నాయకుడు కంభం ద్వారకనాథ్‌రెడ్డి నెరవేర్చి అటు నాయకుల వద్ద, ఇటు ప్రజలతో శభాష్ అనిపించుకున్నారు. సోమల మెయిన్ రోడ్డు నుంచి దిగువకమ్మవారిపల్లె వరకు రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. అలాగే కమ్మోళ్ల చెరువు కట్టప ముళ్లపొదలు పెరిగి 4 గ్రామాల రైతులు తన వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు పడేవారు. ఇటీవల పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం పర్యటనలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి రైతులు, స్థానిక ప్రజలు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో ఈ సమస్యను తాను పరిష్కరిస్తానని వైసీపీ సీనియర్ నాయకుడు ముందుకు వచ్చి ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన హామీని జేసీబీతో ముళ్లపొదలను తొలగించి రాకపోకలకు, రైతులకు ఇబ్బందులఉ లేకుండా చూశారు. దీంతో రైతులు ఎమ్మెల్యే చింతలకు, వైసీపీ నాయకుడు ద్వారకనాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అరాచక వైకాపా పాలనకు చరమగీతం పాడుదాం

– మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్

తంబళ్లపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అరాచక, దౌర్జన్యాల వైకాపా పాలనకు తెదేపా, జనసేన పార్టీల సమన్వయంతో చరమ గీతం పాడుదామని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం తంబళ్లపల్లెలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సంరీ శివ ఆధ్వర్యంలో జరిగిన టీడీపీ, జనసేన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని రూ.2200 కోట్లతో ఎంతో అభివృద్ధి చేశానని వైకాపా పాలనలో అభివృద్ధి జరగకపోగా అవినీతి, భూ కబ్జాలతో నిలువు దోపిడీ చేశారని ఎద్దేవా చేశారు. నాడు చంద్రబాబు పాలనలో జగన్ పాదయాత్రకు మేము ఎలాంటి అడ్డంకులు చేయలేదని, ప్రత్యర్థి పార్టీల మనోభావాలు ఏనాడు దెబ్బతీయలేదని నేటి నాయకులు కక్షపూరితంగా తెదేపా నాయకులపై దౌర్జన్యాలు, అక్రమ కేసులతో భయాందోళనలు సృష్టిస్తున్నారని ఇలాంటి అరాచక పాలన ఎంతో కాలం నిలవదని వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి సాయినాథ్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైకాపా రాక్షస పాలన కొనసాగుతోందని ఇందుకు జనసేన, టీడీపీ నాయకుల ఐకమత్యంతో వైకాపాను బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. తొలుత మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, పర్వీన్ తాజ్, సాయినాథ్‌లకు తంబళ్లపల్లె క్రాస్ రోడ్డు నుంచి కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పురవీధుల్లో బాణాసంచా పేల్చి ప్రత్యేక వాయిద్యాలతో పెద్దమండెం రోడ్డులో సభ సమావేశానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు బీసీ నాయకులు మండల మహిళా నాయకురాలు సిద్దమ్మ, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజజీ మల్లయ్యకొండ ఛైర్మన్ గుంగుల్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, గట్టుమీద శంకర్‌రెడ్డి, యువత గంగరాజు, సోమశేఖర్, కోటకొండ రెడ్డప్ప, నరసింహులు, మ్యూజికల్ శివ, మాజీ ఎంపీటీసీ చలపతి, నాయకుడు తాతిరెడ్డి పీర్ల మాబూ, టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోసువారిపల్లెలో వికసిత్ భారత్‌కు విశేష స్పందన

తంబళ్లపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:




తంబళ్లపల్లె మండలం కోసువాంరిపల్లెలో బుధవారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ విజయలక్ష్మీ, రఘు, వైస్ ఎంపీపీ కోటిరెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సందప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందడం హర్షనీయమన్నారు. అనంతరం ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు శ్రీనివాసులు, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాతతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల వివరాలను గ్రామ సభకు వివరించారు. ప్రధాని మోదీ సందేశం, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల లఘు చిత్ర ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శంకర్‌రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, సిద్దారెడ్డి, ఎంఈవో త్యాగరాజు, ఉపాధి ఇంజినీర్ రామన్న, కార్యదర్శి నరసింహులు, మాజీ ఎంపీటీసీ ఖాదర్ బాషా, సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# కాంపిటీషన్ పోటీలకు అలవాటు పడాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కాంపిటీషన్ పోటీలకకు అలవాటు పడాలని కడప మండల ఎంఈవో అకడమిక్ ఇర్షాద్ అహ్మద్ సూచించారు. బుధవారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ నందు జిల్లా స్థాయి కస్ట్యూమర్ ఫోరం సంబంధించి ఎస్సే కాంపిటీషన్, ఎలక్యూషన్ కాంపిటీషన్ సంబంధించి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతో పాటు అన్ని విభాగాలలో చురుగ్గా పాల్గొని అన్ని విభాగాలలో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉపాధ్యాయులు రహ్మతుల్లా, ఇలియాస్, సీఆర్ఎంటీ శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు తెలుగుయువత అధ్యక్షులు మద్దతు

మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



అంగన్‌వాడీ కార్యకర్తలు సమస్యలకు కోసం చేస్తున్న సమ్మెకు రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు మద్దతు తెలిపారు. బుధవారం మదనపల్లెలో అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న దీక్ష కార్యక్రమంలో శ్రీరామ్‌చినబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకొర వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు దీక్షలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవటం తగదన్నారు. అంగన్‌వాడీల సమస్యలను టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దొరస్వామినాయుడు, అరుణ్, చింటూ, అమరా, శంకర, రవి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ 99వ వ్యవస్థాపకదినోత్సవ వేడుకలు

మదనపల్లె, డిసెంబర్ 27 ప్రభాతవవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వ్యవస్థాపక అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తొపు క్రిష్ణప్ప పతాక అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణప్ప మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తేది లక్నో పట్టణంలో అవిర్భవించడం జరిగిందన్నారు. సిపిఐ పుట్టుక ఎన్నో కుట్రలు, నిర్బాందాలు, కేసులు, జైలు జీవితాల మధ్య జరిగిందన్నారు. రైతుల కార్మిక రాజ్యస్థాపన కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. దున్నేవాడిదే భూమి కావాలని అనేక పోరాటాలు చేయడం జరిగిందాన్నరు. కార్యక్రమంలో జి.చంద్రశేఖర్, మునికాటయ్య, సిద్దయ్య, ఉమా, అనసూయ, మల్లికార్జున, శాంతమ్మ, నిర్మల, శేఖర్, వెంకటరమణ, షకీలా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి

పీలేరు, డిసెంబరు 27 ప్రభాతవార్తః

ఉపాధిహామీ పనులను ఉద్యానపంటలకే కాక వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కేంద్రం ఉపాధి నోడల్ అధికారి ప్రకాస్ ఖిచ్చి సాంకేతిక అధికారి అత్వార్ పవర్ అన్నారు. బుధవారం పీలేరు మండలంలోని శివరామపురం, రేగళ్ల ఫారంపొండ్లు, ఉద్యాన వన పంటలు , బోరుబావులలో నీటి మట్టం పెంపొందే పథకాలను పరిశీలించారు. రైతులు ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని చెప్పారు. వీరి వెంట ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, ఏపీడీ నందకుమార్, సింగిల్‌విండో అధ్యక్షులు నారే వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న ప్రజల్ని కాపాడేందుకే తెదేపా జనసేన కలిసి పోటీ

తెదేపా జాతీయనేత నల్లారి


పీలేరు, డిసెంబరు 27 ప్రభాతవార్తః



ప్రజల్ని కాపాడేందుకే తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ జతకట్టారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్, వినాయకనగర్, కామాటంపల్లె, జేకే కాలనీ, గాజుల వెంకటప్ప వీధి తదితర ప్రాంతాల్లో తెదేపా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో బాబుషూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గాల వారిగా రంగాల వారిగా ప్రజలగొంతు నొక్కి వారికి అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు దూరం చేసి పలు రకాలుగా ఇబ్బందులు పెట్టిన జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓడించడానికి పదునైన వ్యూహాలతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ జతకట్టి రాష్ట్రంలో పోటీ చేయనున్నారని అధికారం ఉందంటూ అనవసరంగా అహంకారం, అసమర్థతతో చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదుచేసి జైలుకు పంపి పాపాన్ని మూట కట్టుకున్నారని కర్ణుడి చావుకు అనేక కారణాలన్నట్లు తన గొయ్యి తానే తవ్వుకున్నారని జగన్‌మోహన్‌రెడ్డి ఒంటెద్దు పోకడ నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో తెదేపా, జనసేన కార్యకర్తలు నాయకులు అనుబంధ సంఘాలు మహిళా సంఘాలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

కేవి.పల్లె, డిసెంబరు 27 ప్రభాతవార్తః



మండలంలోని జిల్లేళ్ల మంద పంచాయతీ బసన్న గారిపల్లెకు చెందిన జయమ్మ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. ఈ నెల 20న భర్తతో కలిసి పీలేరుకు వెళ్లింది తిరిగి ద్విచక్రవాహనంలో వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. కారు ఢీకొనడంతో భర్త చిన్న సిద్దయ్య అక్కడికక్కడే మతిచెందాడు. గాయపడిన జయమ్మను కుటుంబ సభ్యులు తిరుపతికి తీసుకెళ్లారు, అనంతరం చికిత్స పొందుతూ మతిచెందింది. ఈ మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

– ఒకరు అరెస్ట్

రామాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:



పాలకొండలోని కొర్తిమడుగు బీటులో కోర్తిపెంట వద్ద అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని ఒక కూలీని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు వంగిమల బీటు సెక్షన్ ఆఫీసర్ భరణికుమార్ తెలిపారు. 260 కేజీలు బరువు గల 9 దుంగలను స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ 1.21 లక్షలు విలువ చేస్తాయన్నారు. దాడుల్లో బీట్ ఆఫీసర్లు మహబూబ్ బాషా, బేస్ క్యాంప్ సిబ్బంది గురయ్య, ఖాదర్‌వల్లీ, శీను,రెడ్డయ్య,రమణ,కేశవ పాల్గొన్నారు.

# చంద్రబాబును సీఎం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

– మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రామాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

రాష్ట్ర సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అసమర్థ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తెదేపాను గెలిపించి చంద్రబాబునాయుడును సీఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీలో కొత్తపల్లిలో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెదేపా అమలు చేస్తున్న మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాజా నాయక్, బాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సారధిని ఆశీర్వదించండి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, డిసెంబరు 27 ప్రభాతవార్తః



సంక్షేమ పథకాల సారధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మనసారా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రశాంత్‌నగర్, బాపూజీనగర్, ఐసీరెడ్డి బంగ్లా, ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభివద్ది సంక్షేమ పథకాలను చదివి వినిపించారు. స్థానికంగా వచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. జరిగిన అభివద్దిని చూసి ఆదరించాలని కోరారు. రాష్ట్రానికి రెండోసారి సీఎంగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచి జీతన్‌షఫీ, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ నరసింహారెడ్డి,మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు నూతన యూనిఫామ్

పీలేరు, డిసెంబరు 27 ప్రభాతవార్తః



స్థానిక పంచాయతీ కార్మికులకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచి జీనత్ షఫీ చేతులు మీదుగా నూతన యూనిఫామ్, పాదరక్షలు అందజేశారు. పంచాయతీ కార్మికులు సర్పంచి జీనత్ షఫీకి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ ప్రసాద్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవి, పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర

గాలివీడు, డిసెంబర్ 27(ప్రభాతవార్త):

క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాలివీడు గ్రామంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో ఆయన పాల్గొని క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీల వరకు 47 రోజుల పాటు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయం, మండల స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్, ఖోఖో వంటి ఐదు విభాగాల్లో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ నాగభూషణ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్‌మొహియుద్దీన్, వైస్ ఎంపీపీ 2 శ్రీనివాసులు, సచివాలయం కన్వీనర్ సుబ్బారెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురామ్, వినోద్, గంగాదర, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# చిట్వేలిలో టిటిడి ధర్మప్రచార రథం



చిట్వేలి, డిసెంబరు 27 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 2024 జనవరి 21 తేదీన ఎస్‌వి యూనివర్సిటీ అవుట్‌డోర్ స్టేడియంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లక్ష మంది భక్తులచే తలపెట్టిన కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞ ప్రచార రథం బుధవారం చిట్వేలి గ్రామానికి విచ్చేసింది. ప్రధాన వీధుల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ మహాయజ్ఞంలో పాల్గొనేవిధంగా భక్తుల పేర్లను నమోదు చేసుకున్నారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని చాటుతూ, హరిషడ్వర్గాలను అదుపులో ఉంచుకునేందుకు విశ్వశాంతిని పెంపొందించేందుకు వివిధ మటాల పీఠాధిపతులచే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, యావత్ మంది పాల్గొని ఆశీర్వచనం పొందాలని ప్రచార రథ బాధ్యులు సూచించారు.

# కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పీలేరు, డిసెంబరు 27 ప్రభాతవార్తః



స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సర్కులర్ ప్రకారం కాంట్రాక్టరు జీతాలు చెల్లించడం లేదు. ఈఎస్ఐ, పీఎఫ్ అమౌంట్ కార్మికుల ఖాతాలకు జమ అవుతున్నది, లేనిది తెలియడం లేదు, ఈఎస్ఐలో కుటుంబ సభ్యులకు చేర్చకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి కార్మికులకు సంవత్సరానికి పీఎఫ్, ఈఎస్ఐ రశీదులు ఇవ్వాలని ప్రతి 6 నెలలకు ఒకసారి పెరిగే డీఏతో కలిసి చెల్లించాల్సిన జీతం సర్కులర్ నోటీసు బోర్డులో పొందుపర్చాలని కార్మికులకు ఉద్యోగ, భద్రత కల్పించాలని కోరుతున్నాము, స్వీపింగ్, క్లీనింగ్ వారికి మెటీరియల్ కాంట్రాక్టరే ఇచ్చేట్లు చూడాలి, ప్రతి నెలా 10వ తేదీ లోపు కార్మికులకు జీతాల చెల్లించాలని, సమస్యల పరిష్కారానికి కషిచేయాలని కోరారు.

# ఉద్యోగులు విధి విధానాలలో సక్రమంగా పని చేయాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:

జిల్లాలోని గ్రామీణ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ 3వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ శిక్షణ కాలంలో తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని తమ తమ విధి నిర్వహణలో మెళకువలను నైపుణ్యాలను మెరుగుపరుచుకొని గ్రామాల్లో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి గ్రామీణాభివృద్ధిలో చురుగ్గా పాల్గొని ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి పెంపొందించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంజియాజ్ అహ్మద్, రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు.

# స్కార్పియో - స్కూటరు ఢీ

– ప్రొటెక్షన్ వాచర్ మృతి

రామాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:

రామాపురం–లక్కిరెడ్డిపల్లె రహదారిలోని రామాపురం మండలం సుద్దమల్ల క్రాస్ రోడ్డు సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కార్పియో, స్కూటరును ఢీకొని ప్రొటెక్షన్ వాచర్ గోపాల్(35) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. మృతున్ని శవపరీక్షకై లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 16వరోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె




పోరుమామిళ్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త :

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అలాగే వారికి చెల్లించాల్సిన అద్దెలు, కూరగాయల బిల్లులు తక్షణమే అందించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. బుధవారం నాడు 16 అంకె ఆకారంలో కూర్చుని నిరసన తెలిపార అంగన్వాడీలను తక్కువ చేస్తూ వేతనాలు పెంచము అంటూ ఒట్టి చేతులతో పంపేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించకుంటే నిరవధిక నిరాహార దీక్షలకు కూర్చుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు చిన్నయ్య, జిల్లా కమిటి సభ్యులు ఓబుళాపురం విజయమ్మ,ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు మేరి, పోరుమామిల్ల మండల కార్యదర్శి దస్తగిరమ్మ, జ్యోతమ్మ, రేణుకమ్మ, రమాదేవి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు కేంద్రానివి ప్రచారం రాష్ట్రానిదా

మాజీ ఎమ్మెల్యే జయరాములు

బద్వేలు, డిసెంబరు 27 ప్రభాతవార్త :



పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తే ప్రధాని ఫోటోను పెట్టకుండా ముఖ్యమంత్రి ఫోటో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసమని బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జయరాములు అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా కలసపాడు మండలంలోని పిడుగుపల్లి, తంబళ్లపల్లె పంచాయతీలలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పయాత్ర గత కొద్దిరోజులుగా నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నిర్వహిస్తున్నామని అయితే పేదలకు సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రాలకు కోట్ల రూపాయల నిదులు వస్తుంటే వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చేవిదంగా ప్రచారం చేసుకోవడమే కాకుండా పథకాల పంపిణీలో ప్రధాని ఫోటో పెట్టకుండా ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు పెట్టుకోవడం సబబు కాదన్నారు. ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఇప్పటికైనా మార్పు తెచ్చుకుని ప్రధాని ఫోటో ఏర్పాటు చేసి పథకాలను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. వీరివెంట బీజేపీ నాయకులు పందరి తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల సమస్యలపై కలిసి రండి..

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:



బడుగు, బలహీన వర్గాల అగ్రకుల పేదల సమస్యలపై భారతీయ అంబేద్కర్ సేవా వ్యవస్థాపకుడు పీటీఎం శివప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాస్ సంస్థ ఒక కులానికో, మతానికో పరిమితం కాదని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పనిచేస్తోందన్నారు. సమాజంలో ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. బాస్ అధికార ప్రతినిధి చందు మాట్లాడుతూ బహుజనుల సంక్షేమం, ఉపాధి, రక్షణ హక్కులు, చట్టాల పరిరక్షణకు నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బాస్ రాష్ట్ర కార్యదర్శి కె.వి.రమణ, జిల్లా అధ్యక్షులు ముత్యాల మోహన్, జిల్లా కార్యదర్శి సింగన్న, బాస్ నాయకులు ధర్మ యాదవ్, సంగమ నాయకులు వెంకటేష్, లాయర్ వెంకటేష్, అంజనప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భోదనా విధానంలో మార్పురావాలి

డిఈవో శ్రీరాం


పెద్దమండ్యం డిసెంబర్ 27 ప్రభాతవార్త:



విద్యార్థులభోదనా విధానంలో నూతనటెక్నలజీని వినియోగించాలని డిఈవో శ్రీరాపురుషోత్తం అన్నారు. బుధవారం మండలంలోని కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయం, కలిచెర్ల తెలుగు ఉన్నత పాఠశాల, ఆదర్శపాఠశాల, వివిధప్రాథమీక ఉన్నతపాఠశాలలను అకశ్మికతనిఖీచేశారు. ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యావిధానంలో వినూత్నమార్పులు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బైజూస్‌కంటెంట్, ఇంటరాక్టివ్‌ఫ్లాట్ ప్యానెల్‌లను సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని కోరారు. విద్యార్థుల నుండి ఉత్తమఫలితాలు రాబట్టాలని అన్నారు. చదువులో వెనుకబడినవిద్యార్థుల కుప్రత్యేకదృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు ప్రశ్నలుఅడిగి సమాధానాలు రాబట్టారు. ఈకార్యక్రమంలో మండల

# బస్సు యాత్రను విజయవంతం చేయాలి

రామాపురం, డిసెంబరు 27, ప్రభాతవార్త:



వైసీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 11.30 గంటలకు రాయచోటి పట్టణంలోని అభి కల్యాణ మండపం నుంచి బంగ్లా వరకు బస్సు యాత్ర ఉంటుందని ఈ యాత్రను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మాజజీ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డిలు తెలిపారు. ఈ సామాజిక సాధికార బస్సు యాత్రకు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా విక్రేత అరెస్టు



కలికిరి, డిసెంబరు 27, ప్రభాతవార్త:

కలికిరి–కలకడ రోడ్డు మార్గంలో ఓ ప్రైవేటు కల్యాణమండపం వెనక నాటు సారా విక్రయిస్తున్న బ్రహ్మాచారి(50) అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 5లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కే రహీముల్లా తెలిపారు. దాడుల్లో ఏఎస్సై మధుసూదనాచారి, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుల్ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

# శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జయరాములు

బద్వేలు, డిసెంబరు 27 ప్రభాతవార్త :



అయోధ్య రామమందిర అక్షింతల శోభాయాత్ర కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జయరాములు, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ పూజారి పెంచలయ్య స్వాములు యాత్రలో పాల్గొన్నారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా దేశమంతా అక్షింతలు వచ్చిన నేపథ్యంలో వాటిని బద్వేలు అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోబాయాత్రలో పాల్గొన్న జయరాములు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధాన మంత్రి రామమందిరం నిర్మాణం ప్రతిష్టాత్మకమని ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ నిర్మాణం విషయంలో చెప్పిన సమయానికి నిర్వహించడం జరిగిందన్నారు. ఇది హిందువులకు పెద్ద గర్వకారణమని, దీనివలన దేశంలో హిందువులలో ఉన్న ఐక్యతను పెంచడమే కాకుండా లక్ష్యాన్ని నెరవేర్చేదిశగా మోడీచేసిన కృషి ఎనలేదనిదన్నారు. ఇప్పటికే అయోధ్యకు లక్షలాదిమంది భక్తులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారన్నారు.

## రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ

పోరుమామిళ్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త :



మండలంలోని సంచర్ల, పుల్లివీడు పంచాయతీలలో రైతు భరోసా కేంద్రాలను మరియు సచివాలయాలను ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం గురించి వారి ప్రయోజనాలే రాష్ట్ర అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందిందన్నారు. వాలంటీర్ మొదలుకుని ఇంటి వద్దకు వచ్చే రేషన్ బియ్యం వరకు ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల ముంగిటకే తెచ్చిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని తాము గర్వంగా చెబుతున్నామని గత ప్రభుత్వ హయాంలో ఏ అవసరం వచ్చినా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉండేదన్నారు. ప్రజలలో వైసీపీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే వైసీపీపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో వైసీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ చిత్తా ప్రతాప్, పంచాయతీరాజ్ అడ్వయిజర్ నాగార్జునరెడ్డి, చిత్తా రవి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీ బాష, ఈఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

దువ్వూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:



మండలంలోని ప్రజల సమస్యలను వెంటన పరిష్కరించాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో వివిధ రకాల సమస్యలపై అలాగే మండలంలో జరిగిన అభివృద్ధిపై అధికారులు నివేదికలు అందజేశారు. దీంతో పంచాయతీ కార్యాలయం వద్ద మరుగుదొడ్ల నిర్మించాలని సభ్యులు కోరగా వెంటనే నిర్మించేందుకు కృషి చేయాలని మండల సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అలాగే ఇటీవల ఖరీఫ్ సీజన్‌లో వచ్చిన తుపాను వల్ల నష్టపోయిన రైతుల జాబితాను జిల్లా వ్యవసాయాధికారులకు పంపామని ఏవో అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలో ఆరు జిల్లా పరిషత్ హైస్కూళ్ల పరిధిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్తు సమస్యపై ఎంపీటీసీలు, సర్పంచ్, విద్యుత్తు శాఖాధికారులు దర్శించారు. సకాలంలో విద్యుత్తు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఉపాధి హామీ పథకం, డ్వాక్రా, వెలుగు తదితర అంశాలపై చర్చించారు. జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, తహసీల్దారు రమాకుమారి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## బీసీ సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి

– ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటిలో నేడు జరగబోయే సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రతి ఒక్కరూ తరలివచ్చి జయప్రదంచేయాలని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు పిలుపునిచ్చారు. మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, రాయచోటికి తరలివచ్చి బీసీ సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పునరావాస గ్రామాలు అచలంచెలుగా రూ.వంద కోట్లతో అభివృద్ధి పనులు

ఓబులవారిపల్లె, డిసెంబరు 27, ప్రభాతవార్త:



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న కాపుపల్లె హరిజనవాడ అరుంధతివాడ పునరావాస గ్రామాల అభివృద్ధికి ఏపీఎండీసీ సంస్థ రూ.వంద కోట్లతో పునరావాస గ్రామాలలో మౌలిక వసతులతో అంచలంచెలుగా అభివృద్ధి పథంలో గ్రామాలు పయనిస్తున్నాయి. ఎటు చూసినా అత్యంత సుందరంగా వీధి రోడ్లు, లేఅవుట్లు, ఇంటి స్థలాలు దర్శనమివ్వడంతో చూపరులను కనువిందు చేస్తోంది. పనులు ఇంకా నాణ్యంగా చేయాలని గ్రామస్థులు కాంట్రాక్టర్లకు సూచించారు. తప్పులు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఏది ఏమైనా పునరావాస గ్రామాలు అభివృద్ధి పనులు అంచలంచెలుగా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

## క్రీడలకు పెద్దపీట వేసేందుకే ఆడుదాం ఆంధ్ర

ఎమ్మెల్యే కొరముట్ల

చిట్వేలి, డిసెంబరు 27 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణస్థాయిలో ఉండే క్రీడాకారులను ప్రోత్సహించి గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయికి చేర్చేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సుమారు 50 రోజుల పాటు నిర్విఘ్నంగా చేపట్టారని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం చిట్వేలి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ, షటిల్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు షటిల్ ఆటను ఉత్సాహంవంతంగా ఆడుతూ పాల్గొనేవారందరికి శుభం కలగాలని సూచించారు. మానసిక, శారీరక రుగ్మతలను దూరం చేసే ఉల్లాసాన్ని అందించే ఈ ఆటల పోటీల్లో ఉత్సాహవంతులు, యువత పెద్దఎత్తున పాల్గొని పురోగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శిరీష, ఎంపిడిఓ శివరామిరెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, కోడూరు ఉపసర్పంచ్ శివసాయి, యువ నాయకులు శివారెడ్డి, హజరత్‌రెడ్డి, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# జనసందోహం నడుమ అయోధ్య రామయ్య అక్షింతలు ఊరేగింపు

జై శ్రీరామ్ అంటూ మారుమ్రోగిన ప్రధాన రహదారి : భారీ సంఖ్యలో పాల్గొన్న హిందువులు





పులివెందుల డిసెంబర్ 27, ప్రభాతవార్త:

అయోధ్య రామమందిరం నుండి పులివెందుల పట్టణానికి శ్రీరాముడి అంక్షింతలు చేరుకున్నాయి. జన సందోహం నడుమ మంగళవాయిద్యాలతో రామయ్య అక్షింతలు ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సంధర్భంగా బుధవారం హిందూ సంఘాలు శ్రీరాముని అక్షింతలు శిరసు మీద పెట్టుకొని భక్తి శ్రద్ధలతో జైశ్రీరామ్ అంటూ పెద్దఎత్తున హిందూవులు గ్రామోత్సవంలో పాల్గొని వాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజికవర్గ ఇంచార్జ్ వంగల శశిభూషన్‌రెడ్డి మాట్లాడుతూ జనవరి 22వ తేది అయోధ్యలో భవ్యమైన రామమందిరం ప్రారంభోత్సవం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రపంచంలో నలుమూలల నుండి రామభక్తులు లక్షలాదిగా తరలిరావడం జరుగుతుందని ఈరోజు చాల గర్వించదగ్గ విశయం అని అన్నారు. 500సంవత్సరాలుగా అందని ద్రాక్షలాగ మారిన అయోధ్య రామ మందిరం సమస్య పరిష్కారం అయి హిందువుల కల నెరవేరి ఎంతో సుందరమైన, అధ్భుతమైన రామమందిరాన్ని నిర్మించుకున్నామని జనవరి 22వ తేదిన దేశ ప్రధాని నరేంద్రమోడి ప్రారంభించబోతున్నారని కాబట్టి ఆరోజు హిందువులందరికి శుభదినం అన్నారు. ఈ రామయ్య అక్షింతలు ప్రతి ఒక హిందూ ఇంటికి అందేలా చేస్తామని ఆయన అన్నారు. జనవరి 22వ తేది అయోధ్య రామ మందిరంలో పూజ జరిగే సమయంలో మన ఇంటిలో కూడ శ్రీరాముని పూజ చేయాలి అని, అలాగే ఈ అక్షింతలు స్వామివారికి సమర్పించాలి అని అన్నారు. వాయిద్యాలను ప్రొఫెషనల్ కొరియర్ సర్వేశ్వర రెడ్డి, డిజే సౌండ్‌సిస్టమ్‌ను మెగా సెల్‌పాయింట్ ప్రసాద్ సమకూర్చారు. సరస్వతి విద్యామందిరం పాఠశాల విద్యార్థులు ఊరేగింపులో వేసిన చెక్కభజన అందరినీ అలరించాయి. ఈ ఊరేగింపులో ఎటువంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగల శశిభూషన్ రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, హిందూ ఐక్యవేదిక సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, రామచంద్రారెడ్డి, నాగేంద్రప్రసాద్, శివారెడ్డి, మోహన్‌రెడ్డి, అంకాలమ్మ గుడి చైర్మెన్ బ్యాటరీ ప్రసాద్, వాసు, వివేకయాదవ్, గోల్డ్‌షాప్ సాగర్ తదితర హిందూ సోదరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిశ్యత్తుకు గ్యారెంటిలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి


ప్రొద్దుటూరు డిసెంబర్ 27, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 15వ వార్డులో బుధవారం నిర్వహించిన బాబుష్యూరిటీ–భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ బాతుబోయిన సుబ్బారావు, జనసేన మురళీ, గాండ్ల సుధాకర్, కరీముల్లా, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బండి భాస్కర్‌రెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాధరెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సూర్యనారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, నంగనూరు పల్లెటి గుర్రప్ప, రామకృష్ణ, రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, రాష్ట్ర దేవాంగకమిటి సభ్యులు మధుబాబు, వినాకమయ్య, రాముడు, ప్రొద్దుటూరు రూరల్ మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, ప్రొద్దుటూరు పట్టణ ఐటిడిపి ఇంచార్జ్ శంశుద్దీన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, కలెక్టర్ విజయరామరాజు





చాపాడు, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మైదుకూరు శాసనసభ్యులు రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయరామరాజులు సంయుక్తంగా తెలిపారు. కోటి రూపాయల వ్యయంతో బుధవారం మండల పరిధిలోని మదూరు గ్రామ సచివాలయం నూతన భవణంతో పాటు, రైతుభరోసా కేంద్రం, ,విలేజ్‌హెల్త్ క్లినిక్‌లను ప్రారంభోత్సవం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయి నుండి పరిపాలన సాధ్యపడుతుందన్నారు. తద్వారా స్థానిక సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవచ్చు అన్నారు. మదూరు గ్రామంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.18.85కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు నాడు నేడు పనులతో కోట్లు ఖర్చు చేసి సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. జగనన్నా సురక్ష కార్యక్రమం ద్వారా బీపి, షుగర్ వంటి పరీక్షలతో పాటు మరెన్నో రకాల పరీక్షలు ద్వారా ప్రజలకు ఉపయోగకరంగా ఉందన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు ఆరోగ్యశ్రీ కార్డులతో పాటు, ఇళ్ల పట్టాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎంపిపి టి.లక్ష్మయ్య, ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, తహసీల్దార్ యామిని, ఈఓపీఆర్డి రాధాకృష్ణవేణి, వైకాపా నాయకులు అన్నవరం రామ్మోహన్‌రెడ్డి, మదూరు వినయ్‌కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బాల ఓబులమ్మ, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

మైదుకూరు డిసెంబరు 27, ప్రభాతవార్త :



అంగన్వాడీలు తమ డీమాండ్లు తీర్చాలంటు బుధవారం మైదుకూరులో ఉన్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు, గత 16రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు శివకుమార్, షరీఫ్ పాల్గొన్నారు. శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వము అంగన్వాడీల న్యాయమైన డీమాండ్లను పరిష్కరిస్తామని చర్చలకు పిలిచి డీమాండ్లు పరిష్కరించకుండా వెనక్కుపంపడం అంగన్వాడీలను అవమానించడమేనన్నారు. ఎమ్మెల్యే కార్యలయంలో లేకపోవడంలో కొదిసేపు గేటు ముందు బైటాయించి నిరసన తెలిపి ముఖ్యమంత్రికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి షరీప్, సిఐటియు నాయకులు జహంగిర్, భాషా, భాలరాజు, అంగన్వాడి నాయకులు ధనలక్ష్మి, భారతి, శోభ, రిజ్వాన, రమాదేవి తదితరులు పాల్గోన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర

గాలివీడు, డిసెంబర్ 27(ప్రభాతవార్త):

క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాలివీడు గ్రామంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో ఆయన పాల్గొని క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీల వరకు 47 రోజుల పాటు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయం, మండల స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్, ఖోఖో వంటి ఐదు విభాగాల్లో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నాగభూషణ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్‌మొహియుద్దీన్, వైస్ ఎంపీపీ 2 శ్రీనివాసులు, సచివాలయం కన్వీనర్ సుబ్బారెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురామ్, వినోద్, గంగాదర, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం

– ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, డిసెంబర్ 27(ప్రభాతవార్త):



జగనన్న ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం గాలివీడు గ్రామం బలిజపల్లె జగనన్న కాలనీలో వేముల భారతి, వెంకటేష్‌ల నూతన గృహ ప్రవేశ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నవరత్నాలు, పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా ప్రతి నిరుపేద సొంతింటి కలను సాకారం చేసుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ నిర్మితమవుతున్న జగనన్న కాలనీలు గ్రామాలను తలపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదుభూషణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌మొహిద్దీన్, సచివాలయ కన్వీనర్ సుబ్బారెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పరశురాం, వైకాపా నాయకులు వేణుగోపాల్, మధుసూదన్‌రెడ్డి, వెంకటయ్య, ఈశ్వరయ్య, వెంకటాద్రి, సూరి, నాగభూషణం పాల్గొన్నారు.

## తపాలా శాఖలోని పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

అసిస్టెంట్ డైరెక్టర్ శివనాగరాజ

రాయచోటి, డిసెంబర్27, ప్రభాత వార్త :



కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ప్రవేశ పెట్టిన పొదుపు పథకాలను గ్రామీణ తపాలా ఉద్యోగులు ప్రజల్లోకి తీసుకెళ్ళి వారిని చైతన్యవంతులుగా చేసి వారి ద్వారా ఖాతాలు తెరవాలని కర్నూల్ రీజియన్ తపాలా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివనాగరాజ కోరారు. రాయచోటి పట్టణం కేజీఎస్ ఫంక్షన్ హాలు నందు బుధవారం తపాలా ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు తపాలా శాఖకు మూల స్థంభాలన్నారు. తపాలా శాఖ ఆర్థిక అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రశంసించారు. తపాలా శాఖలోని ఆర్‌డి, ఎస్‌డి, టిడి, ఆర్‌పిఎల్‌ఐ, పియల్‌ఐ, మహిలా సమాన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాలను ప్రజలకు చేరువగా తీకుకెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు యాక్సిడెంట్ భీమా చేయించాలని కోరారు. కడప డివిజన్‌లో ఇటీవల ఆకస్మిక ప్రమాదంలో మరణించిన కుటుంబానికి రూ.10లక్షల చెక్కును ఆయన అందజేశారు. అనంతరం కడప డివిజన్ ఎస్పీ మాట్లాడుతూ కడప డివిజన్‌లోని గ్రామీణ తపాలా ఉద్యోగులు డిపార్మెంట్ ఉద్యోగులు తపాలా పథకాలను ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చి ప్రజలందరి చేత ఖాతాలు చెరిపించాలన్నారు. ఎస్పీ రెడ్డి బాషా మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు టార్గెట్లు అంటూ భయపడాల్సిన పని లేదని అనునిత్యం విదుల్లో బాగంగా ఖాతాలు తెరుచుకుంటూ వెళితే అనుకున్న లక్ష్యం సాధిస్తారని తెలిపారు. రాయచోటి ఇన్స్పెక్టర్ అమర్‌నాద్ మాట్లాడుతూ తపాలా శాఖలో అన్ని పథకాలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సెబ్బ రాయుడు ఆర్‌పియల్‌ఐ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మున్నాప్, సమ్ పోస్టుమాస్టర్లు మెయిల్ వర్సెస్ రాజశేఖర్ రెడ్డి, కృష్ణా నాయక్, గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రానిది... సోకు రాష్ట్రానిదా?

బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి రమేష్‌నాయుడు ధ్వజం

రాజంపేట అర్బన్, డిసెంబరు 27 ప్రభాతవార్త

కేంద్ర నిధులతో పంపిణీ చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ రథాలపై సిఎం జగన్ ఫొటోలు పెద్దవి ఏర్పాటు చేసి ప్రధాని మోడి చిత్రం మాత్రం స్టిక్కర్ అతికించడంపై బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు మండిపడ్డారు. బుధవారం రేషన్ పంపిణీ చేసే వాహనాలపై ఉన్న చిత్రాలను చూపిస్తూ జగన్‌సర్కార్ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కేంద్రం నిధులతో రాష్ట్రం సోకులు చేసుకుంటుందని ధ్వజమెత్తారు. కరోనా నుండి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే జగనన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు రథాలపై



ప్రచారం చేసుకోవడం శోచణీయమన్నారు. ఇకనైనా ఇలాంటి నీచ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. అప్పులు చేసి బటన్ నొక్కుతూ సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. కేంద్రం నిధులన్ని దారి మళ్లించి అభివృద్ధి నిరోధకులు అయ్యారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జికె నాగరాజు, బిజెపి సీనియర్ నేత బీముశెట్టి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు డాక్టర్ వేణుప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో ఆర్డీవో పర్యటన

దువ్వూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులో బుధవారం జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగు గంగ బంగ్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోలు బంకు స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల స్థానిక పోలీసు స్టేషన్ వద్ద మెయిన్ రోడ్డుపై మురికి నీరు పారుతుండడంతో ఆ స్థలాన్ని పరిశీలించారు. మురికినీరు రోడ్డుపైకి రాకుండా చూడాలన్నారు. మురికి కాలువ నిర్మించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులతో ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. అలాగే 29వ తేదీన స్థానిక తహసీల్దారు కార్యాలయంలో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం జరుగుతుందని దానికి అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టరు విజయరామరాజు, ఇతర జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు తెలపాలని చెప్పారు. ఆయన వెంట తహసీల్దారు రమాకుమారి, ఇతర అధికారులు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్రా ప్రారంభించిన జడ్పీ వైస్‌చైర్మన్

పెండ్లిమర్రి, డిసెంబరు 27, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లటూరులోని హైస్కూల్లో బుధవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య, వైకాపా మండల కన్వీనరు చంద్రారెడ్డిలు ప్రారంభించారు. ఇందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించారు. అనంతరం బాలయ్య మాట్లాడుతూ ఈ పోటీల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారని తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉంటాయని గెలుపొందిన వారికి నగదు బహుమతులు కూడా ఉంటాయని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఈవోపీఆర్డీ శివరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, సుధాకర్, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడానికే జగనన్నకు చెపుదాం కార్యక్రమం

ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

పెద్దమండ్యం డిసెంబర్ 27 ప్రభాతవార్త



బుధవారం నిర్వహించిన జగనన్నకుచెపుదాం కార్యక్రమం ప్రజాసమస్యలు పరిష్కరించడానికేనని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. ఈకార్యక్రమానికి ఆర్డీవోమురళీ, డిఎల్‌డివో లక్ష్మిపతి, స్పెషల్‌ఆఫీసర్ రవీంద్రలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ మండలంలోని సమస్యలను గుర్తించివాటి పరిష్కారంచేయాలని జగన్‌ప్రత్యేకంగా ఈకార్యక్రమాని నిర్వహించారన్నారు. ఏ సమస్యనైనా ఆన్‌లైన్‌లో పొందుపరిచి వాటిపరిష్కారం సత్వరమే చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భూసమస్యలపైనే వినతులు వచ్చాయని తెలిపారు. వందకుపైగా వచ్చినవినతులను ఆన్‌లైన్‌లో రికార్డ్ చేయడంజరిగిందని వాటిపరిష్కారం వెంటనేచేపడతా మన్నారు. ఈకార్యక్రమంలో మండలస్థాయి అన్నిశాఖలఅధికారులు, ఏఈ, డిఈలు, ప్రజాప్రతినిధులు, జడ్పీటీసిపీరమ్మ, ఎంపిపి పూర్ణచంద్రికారమేష్, ఎంపిడివోశ్రీధర్, సచివాలయసిబ్బంది, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కు పత్రాలు జారి చేసేనా!

రెవిన్యూ అధికారుల చేతివాటం

సిద్ధవటం డిసెంబర్ 27,ప్రభాతవార్త:



జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం రాష్ట్రమంతా జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నది సిద్ధవటం మండలం మందపల్లి గ్రామ పొలం రీ సర్వే పూర్తయ్యి భూ హక్కు పత్రాలు మంజూరు అయ్యి నెల రోజులు పూర్తయిన ఇంతవరకు భూ హక్కు పత్రాలు రైతులకు మంజూరు చేయకపోవడం పై రెవెన్యూ అధికారులు విమర్శలను ఎదుర్కొంటున్నారు మంజూరైన భూ హక్కు పత్రాలు ఎందుకు రెవెన్యూ అధికారులు వద్దనే పెట్టుకున్నారని రైతులకు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నిస్తున్నారు 9(2) నోటీసు రైతులకు జారీ చేసి అభ్యంతరాలపై గ్రామ వార్డు సచివాలయాలలో అప్పీల్ చేసుకునే సదుపాయం కూడా రైతులకు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం పై రెవెన్యూ అధికారులు నీరు కారుస్తున్నారు 1000కోట్ల రూపాయలతో కేటాయించిన రీ సర్వేని తప్పులుగా చేయడంపై ఫలితం ఉన్నా లేనట్లుగానే మారింది భూ సర్వేలో భాగంగా రెవెన్యూ అధికారుల చేతివాటంతో భూ సమస్యల పరిష్కారం జరగడం లేదు ఇప్పటికైనా ఉన్నతి అధికారులు స్పందించి రైతులకు మంజూరైన భూ హక్కు పత్రాలు జారీ చేసేలా చూడాలని రైతులు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# కేంద్రీయ విద్యాలయానికి షాక్

## టిడ్కో పార్క్ వైపు చూపు



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రంఇస్తున్న శరత్‌కుమార్‌రాజు, గ్రామస్తులు

రాజంపేట,డిసెంబర్ 27,ప్రభాతవార్త:

రాజంపేట మండలానికి ఎన్నో ఏళ్ల క్రితం మంజూరైన కేంద్ర విద్యాలయానికి స్థల షాక్ తగిలింది. దీనికోసం ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏకమై చేసిన చర్చలు అప్పుడు సఫలమై, ఇప్పుడు విఫలానికి దారితీసాయి. కేంద్ర విద్యాలయానికి కేటాయించిన పది ఎకరాల స్థలం టిడ్కో పార్కు వైపు అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. దీంతో సీనియర్ న్యాయవాది కొండూరు శరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో ఎస్సార్ పల్లె గ్రామానికి చెందిన ప్రజలు ఆ స్థలంలో పార్కు నిర్మించేందుకు వీలు కాదని ఎదురు తిరిగారు. ఈ సందర్బంగా శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఉన్న మున్సిపాలిటీ ప్రతినిధులు చెత్త ఆలోచనలను మాను కోవాలన్నారు. ఏదైనా ప్రజల కోసం అభివృద్ధి పనులు చేయాలంటే తెర వెనుక రాజకీయాలు చేస్తు బాగుండదన్నారు. రాజంపేట పట్టణం మున్సిపాలిటీ అయినప్పటికీ ఎక్కడపడితే అక్కడ మురుగునీరు చెత్తకుప్పలు దర్శనమిస్తున్నా యన్నారు. ముందు పట్టణ ప్రాంతాన్ని సుందరంగా తయారు చేస్తే ఆ తరువాత ప్రజల కోసం సుందరమైన పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తే ఎవరు కాదనరన్నారు. ఇంట్లో ఈగలు మోత బయట పల్లకిలో మోత అన్న చందంగా మున్సిపాలిటీ పట్టణంలో చెత్తకుప్పలో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తుంటే దాని పట్ల చర్యలు తీసుకోవలసిన ప్రజా ప్రతినిధులు దేనికోసం కేటాయించిన స్థలాన్ని పార్కు పేరుతో కబ్జాలు చేసేందుకు సహకరించడం సరైంది కాదన్నారు. గతంలో సర్వే నెంబర్ 12 74/1-2 లో సుమారు 14 ఎకరాలు ఖాళీ ఉందన్నారు. దీనికోసం పక్కనే ఉన్న గ్రామ ప్రజల అవసర నిమిత్తం నాలుగు ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన 10 ఎకరాలు కేంద్ర విద్యాలయానికి కేటాయించడం జరిగిందన్నారు. అప్పట్లోనే టిడ్కో పార్కు కోసం 14 ఎకరాలు స్వాధీనం చేసేకోవాలని చూసిన ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. అయితే కోర్టులో ఉన్న కేసును వెనక్కు తీసుకుంటే నాలుగు ఎకరాలు ఎస్ఆర్ పల్లె గ్రామస్తులకు, మిగతా పది ఎకరాలు కేంద్ర విద్యాలయానికి కేటాయిస్తామని చెప్పిన ప్రజా ప్రతినిధులు నేడు విద్యా లయానికి షాక్ ఇచ్చి టిడ్కో పార్కు కోసం సుందరికరమైన పార్కును ఏర్పాటు చేయడానికి సరైనది కాదన్నారు. ఇదే జరిగితే చుట్టుపక్కల ప్రాంతాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు ఏకమై ప్రాణాలకు తెగించైనా అడ్డుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అనంతరం వినతిపత్రాన్ని డిప్యూటీ తాహశీల్దార్‌కు అంద జేశారు.